www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

విజయ దశమి శుభాకాంక్షలు

కామాక్షిదేవికి యాలకులు, లవంగాలతో అలంకరణ

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నవమిని పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనకాపల్లి నిదానందొడ్డిలోని కామాక్షిదేవి అమ్మవారు భద్రకాళిదేవి అవతారంలో దర్శనమిచ్చారు. అమ్మవారి మూలవిరాట్‌ను ఎనిమిది కిలోల యాలకులు, రెండు కిలోల లవంగాలతో ఆకర్షణీయంగా అలంకరించారు.

-అనకాపల్లి టౌన్



యాలకులు, లవంగాలతో కామాక్షిదేవిని అలంకరించిన దృశ్యం

శనివారం | 12-10-2024 | పేజీలు: 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 178 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ. 9.15 -10.47; దుర్ముహూర్తం: ఉ. 6.11-7.44; అమృతఘడియలు: రా. 6.28-8.00; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | అనకాపల్లి జిల్లా

Visakhapatnam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

చెక్కపై దుర్గమ్మ రూపం



దార్ల రవి చెక్కపై చెక్కిన అమ్మవారి రూపం, త్రిశూలం, ఓంకారం

నక్కపల్లి, అక్టోబరు 11: విజయదశమిని పురస్కరించుకుని మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి అమ్మవారి రూపాన్ని చెక్కగా చక్కగా చెక్కాడు. త్రిశూలం, జగన్మాత నేత్రాలు, ఓంకారాన్ని అద్భుతంగా తయారు చేశాడు. వీటిని తయారు చేయడానికి తనకు గంటన్నర సమయం పట్టిందని రవి చెప్పాడు.

3,214

జిల్లాలో మద్యం షాపుల ఏర్పాటుకు అందిన దరఖాస్తుల సంఖ్య ఇది

- ఎనిమిది సర్కిళ్ల పరిధిలో 136 దుకాణాలు
- ఒక్కో షాపునకు సగటున 23.63 దరఖాస్తులు
- ఆన్‌లైన్‌లో కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ
- తుది జాబితామరింత పెరుగుతుందని అధికారుల అంచనా
- 14న డ్రా ద్వారా షాపులు కేటాయింపు
- 16 నుంచి అందుబాటులోకి ప్రైవేటు మద్యం దుకాణాలు




ఎలమంచిలి ఎక్సైజ్ కార్యాలయం వద్ద మద్యం షాపుల దరఖాస్తుదారులు

అనకాపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రైవేటు మద్యం షాపుల ఏర్పాటు కోసం ఔత్సాహికులు పెద్ద ఎత్తున దరఖాస్తులు అందజేశారు. శుక్రవారం సాయంత్రం ఏడు గంటలతో గడువు ముగియగా, జిల్లాలో ఎనిమిది ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో 136 మద్యం షాపుల కోసం 3,214 మంది దరఖాస్తు చేశారు. ఒక్కో దుకాణానికి సగటున 23.63 దరఖాస్తులు అందాయి. ఫీజు రూపంలో ప్రభుత్వానికి రూ.64.28 కోట్ల ఆదాయం వచ్చింది. జీవీఎంసీ పరిధి వున్న అనకాపల్లిలోని 12 మద్యం షాపులు విశాఖ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ పరిధిలో చేర్చారు. దీంతో మిగిలిన 24 మండలాలు, రెండు మునిసిపాలిటీల్లో 136 మద్యం దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దరఖాస్తులకు శుక్రవారం సాయంత్రంతో గడువు ముగిసింది. అనకాపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 15 షాపులకు 372 దరఖాస్తులు, సబ్బవరం పరిధిలో 19 షాపులకు 327, నర్సీపట్నంలో 21 షాపులకు 543, గొలుగొండలో 8 షాపులకు 234, ఎలమంచిలిలో 20 షాపులకు 560, చోడవరంలో 22 షాపులకు 530, పాయకరావుపేటలో 18 షాపులకు 364, వి.మాడుగుల 13 షాపులకు 284 దరఖాస్తులు అందాయి. జిల్లాలో సగటున ఒక్కో మద్యం దుకాణానికి 23.63 దరఖాస్తులు అందాయి. సర్కిళ్ల వారీగా పరిశీలిస్తే.. అనకాపల్లిలో 24.8 దరఖాస్తులు, సబ్బవరంలో 17.21, నర్సీపట్నంలో 25.85, గొలుగొండలో 29.25, ఎలమంచిలిలో 28, చోడవరంలో 24.09, పాయకరావుపేటలో 20.22, వి.మాడుగుల సర్కిల్‌లో 21.84 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. కాగా ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తుల స్వీకరణకు శుక్రవారం రాత్రి 7 గంటలతో ముగిసిందని, ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నదని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖాధికారి సుధీర్ తెలిపారు. అందువల్ల దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. 14వ తేదీన అనకాపల్లి సత్యాగ్రాండ్ ఫంక్షన్ హాలులో డ్రా ద్వారా షాపుల కేటాయింపు జరుగుతుందని, 16వ తేదీన ప్రైవేటు మద్యం షాపులు ప్రారంభం అవుతాయని ఆయన పేర్కొన్నారు.


విపత్తుపై విజయం

పెనుతుఫాన్‌ను ఎదుర్కొన్న నిలబడ్డ విశాఖపట్నం

- హుద్‌హుద్ విలయానికి నేటికి పదేళ్లు
- అవకాశంగా తీసుకుని ఎదిగిన నగరం



హనుమంతవాక జంక్షన్ ప్రస్తుతం



హుద్‌హుద్ తరువాత హనుమంతవాక జంక్షన్

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

హుద్ హుద్. ఈ పేరు వింటే ఉమ్మడి విశాఖ జిల్లా.. ముఖ్యంగా విశాఖ నగర ప్రజల ఒళ్లు ఒక్కసారిగా జలదరిస్తుంది. ఓ విషాద వీచిక కళ్ల ముందు కదలాడుతుంది. పదేళ్ల క్రితం ఇదే రోజున (2014 అక్టోబరు 12) విశాఖపట్నం 'హుద్ హుద్' తుఫాన్ ధాటికి చిగురుటాకులా వణికిపోయింది. గంటకు 206 కి.మీ.ల వేగంతో వీచిన గాలులకు ఛిన్నాభిన్నమైపోయింది. రూపురేఖలు కోల్పోయింది. చెట్లు కూకటివేళ్లతో సహా విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. సమాచార వ్యవస్థ స్తంభించిపోయింది. చిమ్మచీకట్లు. నగరం ఎలా కోలుకుంటుందో, ఎప్పటికి తేరుకుంటుందోనని అంతా భయపడ్డారు. కానీ కిందికి కొట్టిన బంతి ఎలా పైకి లేస్తుందో అదేవిధంగా విశాఖపట్నం శరవేగంతో అభివృద్ధి సాధించింది. ఇప్పుడు విశాఖ నగరాన్ని చూసినవారు ఎవరైనా హుద్ హుద్ తుఫాన్‌కు దెబ్బతిన్నది ఈ నగరమేనా?...అని ఆశ్చర్యపోతారు. అంతలా మారిపోయింది. స్మార్ట్ సిటీగా రూపాంతరం చెందింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా పేరు తెచ్చుకుంది.



తుఫాన్ బాధితుల గోడు వింటున్న సీఎం చంద్రబాబునాయుడు (ఫైల్ ఫొటో)

విశాఖపట్నానికి తుఫాన్లు కొత్త ఏమీ కాదు. బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడి వాయుగుండంగా ఆపై తుఫాన్లుగా మారి ఎన్నోసార్లు ఇక్కడ తీరం దాటుతుంటాయి. ఆ వర్షాలకు పంటలు కోల్పోయి, ఇళ్లు కూలిపోయి బాధపడిన సందర్భాలు అనేకం. కానీ 2014 అక్టోబరు 12న వచ్చిన హుద్ హుద్ తుఫాన్ సాధారణమైనది కాదు. గంటకు 206 కి.మీ.ల వేగంతో వీచిన పెనుగాలులకు వేల సంఖ్యలో వృక్షాలు నేలకూలాయి. హైవే మొత్తం కూలిన వృక్షాలతో నిండిపోయింది. రవాణా వ్యవస్థ నిలిచిపోయింది. జనజీవనం స్తంభించిపోయింది. విశాఖ నగరంలో 50 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. మూడు రోజులు ఉత్తరాంధ్ర మొత్తం కటిక చీకటిలో కాలం గడిపింది. ఆ చీకటిలోనే వెలుగు రేఖలా రాత్రికి రాత్రి విశాఖపట్నం చేరుకున్నారు నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. వారం, పది రోజులు పాటు ఇక్కడే వున్నారు. పెను తుఫాన్ గాలులకు ఉత్తరాంధ్రాలో ఏడు వేలకు పైగా ట్రాన్స్‌ఫార్మర్లు, 60 వేల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. 361 సబ్‌స్టేషన్లు పనిచేయకుండా పోయాయి. దాదాపు 12 వేల మంది సిబ్బందిని యుద్ధ ప్రాతిపదికన రంగంలో దించి మూడు రోజుల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. ప్రస్తుత అనకాపల్లి జిల్లా పరిధిలోని సముద్ర తీర మండలాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలు, తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రహదారులు ఎక్కడికక్కడ కోతకు గురయ్యాయి. ప్రజలకు అవసరమైనవన్నీ సమకూర్చి, జనజీవనం మళ్లీ సాధారణ స్థాయికి చేరిన తరువాతే విజయవాడ తిరిగివెళ్లారు. విశాఖపట్నం చరిత్రను తిరగ రాయడానికే ఆ తుఫాన్ వచ్చిందా?...అన్నట్టుగా నగరం ఇప్పుడు అభివృద్ధి సాధించింది. స్మార్ట్ సిటీగా జాతీయ స్థాయి గుర్తింపు వచ్చింది. స్థూల ఆదాయం లెక్కల పరంగా చూసుకుంటే దేశంలో ఎనిమిదో స్థానంలో నిలిచింది.

తొలగిన చెత్త సమస్య

నర్సీపట్నం నుంచి విశాఖలోని కాపులుప్పాడకు తరలింపు

- 'జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్'కి సరఫరా
- మూడు టిప్పర్లతో రోజూ 30 టన్నులకుపైగా చెత్త రవాణా



ఎక్స్‌కవేటర్‌తో టిప్పర్‌లోకి చెత్త లోడింగ్

నర్సీపట్నం, అక్టోబరు 11: స్థానిక మునిసిపాలిటీలో చెత్త సమస్య ఎట్టకేలకు తొలగిపోయింది. పదేళ్లుగా కొండలా పేరుకు పోయిన చెత్తకు పరిష్కారం లభించింది. బలిఘట్టంలోని డంపింగ్ యార్డులో పేరుకు పోయిన వ్యర్థాలను విశాఖలోని కాపులుప్పాడలో వున్న 'జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్'కి తరలిస్తున్నారు. చెత్త ఎత్తడానికి, రవాణా ఖర్చుల కోసం మునిసిపాలిటీ సాధారణ నిధుల నుంచి రూ.6.5 లక్షలు ఖర్చు చేస్తున్నారు.

మునిసిపాలిటీ పరిధిలోని నివాసాలు, కూరగాయల మార్కెట్లు, మెయిన్ రోడ్డులోని దుకాణాల నుంచి రోజూ 30 టన్నులకుపైగా చెత్త వస్తున్నది. దీనిని బలిఘట్టంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌కి తరలించి, తడి చెత్తతో సేంద్రియ ఎరువును తయారు చేస్తున్నారు. పొడి చెత్తను డంపింగ్ యార్డులో కుప్పగా పోస్తున్నారు. పదేళ్ల నుంచి ఇదే విధంగా చేస్తుండడంతో పొడి చెత్త భారీగా పేరుకుపోయింది. చివరకు చెత్త వేయడానికి ఖాళీ స్థలం లేకుండా పోయింది. దీంతో మునిసిపాలిటీలో చెత్త సేకరణ అస్తవ్యస్తంగా మారింది. వీధుల్లో ఇళ్ల నుంచి చెత్త సేకరణ వారంలో రెండు రోజులు మాత్రమే చేసే వారు. మెయిన్ రోడ్డులో కూడా ఇదే పరిస్థితి నెలకొనడంతో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి వుంటున్నది. ప్రతిపక్షాలతోపాటు ... మిగతా 4వ పేజీలో

భగీరథీ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయకుమార్

అచ్యుతాపురం, అక్టోబరు 11 : హరిపాలెం అంద లాపల్లి కొండపై ఉన్న భగీరథీ అమ్మవారిని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జనపరెడ్డి నర్సింగరావు, కాండ్రేగుల సూర్యనారాయణ పాల్గొన్నారు.





ఆలయాల్లో ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు


మహిషాసురమర్దిని అలంకరణలో సతకంపట్టు కనకదుర్గమ్మ


కన్యకాపరమేశ్వరికి లక్ష పసుపుకొమ్ములతో అర్చన


కన్యకాపరమేశ్వరి ఆలయంలో బిందెలపై నాట్యం చేస్తున్న కళాకారులు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 11 : పట్టణంలోని పలు ఆలయాల్లో శుక్రవారం శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూకాంబిక అమ్మవారి ఆలయంలో సహస్ర కమలార్చన తోవమాలసేవన ఆలయ ఈవో సుజాత ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అన్నసమారాధన చేశారు. సతకంపట్టులోని కనకదుర్గమ్మ అమ్మవారు మహిషాసురమర్దినిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నిదానందొడ్డిలోని కామాక్షిదేవి అమ్మవారు భద్రకాళీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారి మూలవిరాట్‌ను ఎనిమిది కిలోల యాలకులు, రెండు కిలోల లవంగాలతో ప్రత్యేక అలంకరించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు నవదుర్గలదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి లక్ష పసుపుకొమ్ములతో అర్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చిన్నారుల కూచిపూడి నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. ఇదిలావుండగా గౌరీపంచాయతన, సంతోషి మాత, లక్ష్మీదేవిపేట, విజయరామరాజుపేట అండర్‌బ్రిడ్జి వద్ద ఆలయాల్లో భవానీమాతకు ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పార్కు జంక్షన్‌లో జనసేన నాయకుడు దూలం గోపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ మండపం వద్ద మహా చండీయాగంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. పలు ప్రాంతాల్లో భవానీ భక్తులు మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవార్లకు పూజలు చేశారు. పలుచోట్ల అన్నసమారాధన నిర్వహించారు.


మబ్బుల మాటు నుంచి ఉదయిస్తున్న సూర్యుడు

సుందర సూర్యోదయం

అచ్యుతాపురం, అక్టోబరు 11 : పూడిమడక తీరంలో శుక్రవారం ఉదయం సూర్యోదయం అబ్బుర పరచింది. ఒక వైపు దట్టమైన మేఘాలు, మరోవైపు సముద్రపు అలలు, అప్పుడే చేపల వేటకు వెళ్తున్న పడవలు.. ఆ దృశ్యం ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేసింది. సముద్రంలోంచి పైకి వస్తున్న అతి పెద్ద సూర్యబింబం చూడముచ్చటగా కనిపించింది. మహర్నవమి సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి పూడిమడక తీరానికి సముద్ర స్నానాలకు వచ్చిన భక్తులు ఈ దృశ్యాన్ని క్లిక్ మనిపించారు.

గ్రామాల్లో దసరా పూజలు



రాంబిల్లి, అక్టోబరు 11: దేవీ శరన్నవరాత్రిఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని అప్పన్నపాలెం, సంతపాలెం, పంచదార్ల, లాలంకోడూరు, వెంకటాపురం రాంబిల్లి, దిమిలి తదితర గ్రామాల్లో దుర్గాదేవి అమ్మవారికి భవానీ భక్తులు పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పలు రకాల అవతారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భజనలు చేసి అమ్మవారిని ఆరాధించారు. మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయాలు వద్ద మధ్యాహ్నం అన్నసమారాధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





ఆలయాల్లో సామూహిక కుంకుమ ప్రత్యేక పూజలు

ఎలమంచిలి, అక్టోబరు 11 : నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని పలు ఆలయాల్లో నిర్వహించిన సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చారు. చారిత్రాత్మక రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు పెంజెరువు వద్ద ఉన్న దుర్గామాత ఆలయంలో సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో మహిళలు ఉపవాసదీక్షలు చేపట్టి సామూహిక పూజల్లో పాల్గొన్నారు. దీంతో దుర్గామాత ఆలయాల్లో ప్రత్యేక ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అలాగే పట్టణంలోని దుర్గామాత నవరాత్రి మండపాలు వద్ద కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.


పెంజెరువు దుర్గామాత ఆలయంలో సామూహిక పూజలు

అచ్యుతాపురం సంతలో దసరా సందడి

30 శాతం వరకు పెరిగిన గొర్రెలు, నాటుకోళ్ల ధరలు


అమ్మకానికి తెచ్చిన సంతలో గొర్రెలు

అచ్యుతాపురం, అక్టోబరు 11 : దసరా సందర్భంగా అచ్యుతాపురంలో శుక్రవారం జరిగిన సంత గొర్రెలు, మేకలు, నాటుకోళ్ల అమ్మకాలతో సందడిగా మారింది. దసరా పండుగ కావడంతో పెంపకందారులతోపాటు కొనుగోలుదారులు కూడా పెద్ద సంఖ్యలో వచ్చారు. సాధారణ రోజులతో పోలిస్తే గొర్రెలు, నాటుకోళ్లధరలు 30 శాతంపైగా పెరిగాయి. ఇక్కడ పశువులు, గొర్రెలు, మేకలు, నాటుకోళ్ల అమ్మకాలు, కొనుగోళ్లకు ఈ సంత ప్రసిద్ధి. ఎలమంచిలి నియోజకవర్గంతో పాటు అనకాపల్లి, విశాఖ,విజయనగరం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి కూడా కొనుగోలుదారులు వస్తుంటారు. దసరా, సంక్రాంతి పండగల ముందు జరిగే సంతల్లో నాటుకోళ్లు, మేకలు, గొర్రెలు ఎక్కువగా అమ్ముడుపోతుంటాయి. శుక్రవారం జరిగిన సంతకు వేల సంఖ్యలో నాటు కోళ్లు, వందలాది మేకలు, గొర్రెలను తీసుకువచ్చి విక్రయించారు. సాధారణ రోజులతో పోలిస్తే మేకలు, గొర్రెలు రూ.1,500 నుంచి రూ.2,500 వరకు అధికంగా ధర పలికాయి. గత వారం సుమారు రెండు కేజీల బరువున్న నాటుకోడి రూ.1,600లకు విక్రయించగా, ఈ వారం రూ.2,100కు విక్రయించారు.







విజయదశమి వేడుకలకు వెంకన్న ఆలయం ముస్తాబు

నక్కపల్లి, అక్టోబరు 11 : మండలంలోని ఉపమాక క్షేత్రం విజయదశమి వేడుకలకు ముస్తాబైంది. దసరా ఉత్సవాలు సందర్భంగా అశ్వీయుజమాసం ప్రారంభం నుంచి పది రోజులపాటుఆలయంలో పలు పూజా కార్యక్రమాలు, తిరువీధి సేవలు జరుగుతుంటాయి. శనివారం విజయదశమి రోజున శమీ పూజ, వినోద ఉత్సవం నిర్వహిస్తారు. దశమి ముందు రోజున మృగవేటకు వెళ్లిన స్వామివారు అత్తింటి వారిచ్చిన అంగుళీకరణాన్ని జారవిడుచుకుంటారు. మృగవేట అనంతరం తిరిగివెళ్లిన స్వామివారిని, తన పుట్టింటి వారిచ్చిన ఉంగరమేది? ఎవరికిచ్చారు? అని నిలదీస్తారు. దీంతో పారేసుకున్న ఉంగరాన్ని వెతకడానికి స్వామివారు తిరిగి వెళతారు. వినోద ఉత్సవంగా పిలిచే ఈ సన్ని వేశాలను ఆలయ అర్చకుల పరివారం కళ్లకు కట్టినట్టు ఎంతో రసవత్తరంగా నిర్వహిస్తుంది. వినోద ఉత్సవం శనివారం మధ్యాహ్నం మాడవీధుల్లో జరుగుతుంది.


విద్యుత్ దీపాల వెలుగుల్లో ఉపమాక ఆలయం

సబ్బవరం తహసీల్దార్‌గా చిన్నికృష్ణ

సబ్బవరం, అక్టోబరు 11 : సబ్బవరం తహసీల్దార్‌గా బి.చిన్నికృష్ణ నియమితులయ్యారు. ఈయన ఇంతకు ముందు అల్లూరి జిల్లా కలెక్టరేట్‌లో ఏవోగా పనిచేశారు. తాజాగా ఆయనను సబ్బవరం తహసీల్దార్‌గా నియామిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నట్టు తెలిసింది.





సంప్రదాయబద్ధంగా దుర్గమ్మకు సారె

పరవాడ, అక్టోబరు 11 : మండల కేంద్రం పరవాడ బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి దుర్గమకు సారెను సమర్పించారు. మహిళలంతా పిండి వంటలు తయారు చేసి సారెగా దుర్గమ్మకోసం తీసుకువెళ్లి నైవేద్యంగా సమర్పించారు. దీనిలో భాగంగా సారెను గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మీ శ్రీనివాస్ దంపతులతో పాటు స్థానిక నాయకులు రెడ్డి శ్రీనివాసరావు, పైలా రామచంద్రరావు, పైలా పోతునాయుడు, బొంకులదిబ్బయూత్ అసోసియేషన్ ప్రతినిధులు పైలా హరీష్, చీపురుపల్లి శ్రీనివాసరావు, పైలా పైడంనాయుడు తదితరులు పాల్గొన్నారు.


సారె తీసుకువెళ్తున్న మహిళలు

11 షాపులకు 101 దరఖాస్తులు

పరవాడ, అక్టోబరు 11 : మండలం నుంచి 11 మద్యం షాపులకు 101 దరఖాస్తులు వచ్చా యి. ఒక్కో షాపునకు యావరేజ్‌గా తొమ్మిది దరఖాస్తులు వచ్చాయి. 24 నంబరు షాపునకు తొమ్మిది దరఖాస్తులు రాగా, 25, 26, 27 నంబరు గల షాపులకు పదేసి చొప్పున దరఖాస్తులు, 28, 29, 30, 31, 32, 33 షాపులకు తొమ్మిదేసి చొప్పున దరఖాస్తులు, 34 నంబరు గల షాపునకు 11 దరఖాస్తులు వచ్చాయి.

తొలగిన చెత్త సమస్య

... 1వ పేజీ తరువాయి

అధికారంలో వున్న వైసీపీ కౌన్సిలర్లు కూడా ప్రతిఇ కౌన్సిల్ సమావేశంలో చెత్త సమస్యను ప్రస్తావించి, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడం పరిపాటిగా మారింది. బలిఘట్టం డంపింగ్ యార్డులో ఖాళీ స్థలం లేకపోవడంతో చెత్త తరలించేందుకు అవకాశం లేదని శానిటరీ ఇన్‌స్పెక్టర్ సమాధానం ఇచ్చేవారు.

ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్థానిక ఎమ్మెల్యే, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పట్టణంలో పారిశుధ్య సమస్యపై దృష్టి పెట్టారు. చెత్త సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆయన ఆదేశించడం తో మునిసిపల్ కమిషనర్ జంపా సురేంద్ర చర్యలు చేపట్టారు. నర్సీపట్నం డంపింగ్ యార్డులోని చెత్తను విశాఖపట్నం కాపులుప్పాడలోని జిందాల్ కంపెనీకి చెందిన చెత్త నుంచి విద్యుత్ తయారీ కేంద్రానికి తరలిస్తున్నారు. మూడు టిప్పర్లతో రోజూ 30 టన్నులకుపైగా చెత్తను పంపుతున్నారు. దీంతో డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్త సమస్య తొలగిపోనున్నది.







CLASSIFIEDS

NURSERY

★ **Ecofriends Nursery** available all fruit, Indoor, Avenue, Outdoor Plants, Land Scaping, Rented Plants for Functions. Cont.: 9246627567, 9246651236
AJV_204556

FLATS FOR SALE

★ **Ready to Occupy** 2 BHK 1030 sft. Flats for Sale in Nature's Nest with quality construction, Near to Highway, Pollution's Free Zone, Semi Gated Community, Well Street Lighting, Beside Park & all these amenities have this project at Tagarapuvalasa. Cont.: **9866746418**
AJV_204565

» **Furnished, E/F, 3BHK (1412 S.Ft)** Flat Sale. (F No - 308) PH C Block, Sivajinagar, Near Aganampudi Toll Plaza. **9000344345, 9441466928**
AJB_4433

PLOT FOR SALE

★ **Vuda 538 sq.yds (269x2)** West Facing, 50 ft. Road, Padmavati Nagar, Walkable to Vepagunta to Simhachalam 200 ft. BRTS Road. Cont.: **8309494629, 9885180930**
AJV_204558

» **VJA, రాజధాని అమరావతి, మంగళగిరి,** గన్నవరం బెంజిసర్కిల్‌కి 5 కిమీ, బందరు రోడ్డు, నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ప్లాట్స్ చ.గ. 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర. **78934 21245**
AJB_92

LAND FOR SALE

★ రణస్థలం జంక్షన్ రామతీర్థాలు వెళ్ళే రోడ్డుకి 2వ బిట్టు 33 సెంట్లు (హాస్పిటల్ జంక్షన్ 2 రోడ్ కార్నర్) E/N ఫేసింగ్ 30 ft. రోడ్ & సరౌండింగ్3 కాలేజీలు. సంప్ర॥ 8309494629, 9885180930
AJV_204559

★ **2 acres mango grd** with fencing / gate bore well motor. 40 mango trees & 15 to 20 yrs. 900 teak trees & dairy farm 900 stf shed @ 1.80 lks. (percent) & in kirla 70 cents mango grd 1.20 laks percent. Ph: 98483 72035, 98666 99996
AJV_204557

HOUSE FOR SALE

★ చినముషిడివాడ శారదాపీఠం దగ్గర సాయినగర్‌లో 210 చ॥గ॥ G+3 ఫ్లాట్ (3 BHK) & 134 G+1 సెల్లార్, లిఫ్ట్, కార్ పార్కింగ్ ఇల్లు అమ్మకం కలదు. సంప్ర॥ 9160065707, 6302092839
AJV_204564

CONSULTANCY

★ విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో, వ్యవసాయ భూములు, లే-అవుట్స్, డెవలప్‌మెంట్స్‌కు కావలెను. అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర॥ శిరుగుడి వాసు, 9866029694
AJV_204568

LEASE

★ **Detergent Powder Manufacturing Plant** is available for lease with fully equipped with auto pouch packing of 100 grams to 1 kg. capacity of the plant 20 mt /day. Basic raw materials available near by the location. Cont.: **8712298444**
AJV_204570

JOBS

★ **Wanted Acountent** Female person with Two Wheeler Vehicle, Fluent English. Aganampudi, Gajuwaka. Ph. 8712298444
AJV_204569

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact :
9963231176
9966165093

నేడు కనకదుర్గమ్మల ఊరేగింపు

» భారీగా ఏర్పాట్లు » ప్రత్యేక విద్యుద్దీపాలంకరణతో వీధుల్లో ధగధగలు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 11 : శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా సతకంపట్టు కనకదుర్గమ్మ ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన విద్యుత సెట్టింగ్‌లు పలువురిని విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.చిన నాలుగు రోడ్ల జంక్షన్ నుంచి మెయిన్‌రోడ్డు, ఆంధ్రాబ్యాంక్ రోడ్డు, పరమేశ్వరి పార్కు జంక్షన్, సతకంపట్టులోని అమ్మవారి ఆలయానికి వెళ్లే మార్గాల్లో భారీ విద్యుత్ సెట్టింగ్‌లు ఏర్పాటు చేశారు. కనకదుర్గమ్మ, సరస్వతిదేవి, అయోధ్య రామమందిరం సెట్టింగ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దారి పొడువున విద్యుత్ తోరణాలు కూడా గవరపాలెం ప్రాంతంలో ఏర్పాటు చేశారు. శరన్నవరాత్రి ముగింపు కావడంతో శనివారం సాయంత్రం నుంచి అనకాపల్లి పట్టణంలో కనకదుర్గమ్మల ఊరేగింపు ప్రారంభం కానుంది. భారీ ఎత్తున చేపట్టే ఈ ఊరేగింపులో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారుల నేలవేషాలు ప్రత్యేక ఆకర్షణగా నిలబోతున్నాయి. అలాగే రాత్రికి గవరపాలెంలోని పలుచోట్ల పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ఉత్సవ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, పీవీ రమణ, భీమరశెట్టి వరహా నూకరాజు తెలిపారు. పలుచోట్ల స్టేజి కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో బాణసంచా వెలుగులు సిద్ధం చేస్తున్నామన్నారు. ఊరేగింపు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పట్టణ సీఐ టీవీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



పార్కు సెంటర్ వద్ద అయోధ్య రామమందిరం సెట్టింగ్

మద్యం దుకాణాల ఏర్పాటుకు 327 దరఖాస్తులు : ఎక్సైజ్ సీఐ

సబ్బవరం, అక్టోబరు 11 : సబ్బవరం సర్కిల్ పరిధిలోని సబ్బవరం, పరవాడ మండలాల్లో మద్యం దుకాణాల ఏర్పాటుకు 327 దరఖాస్తులు అందినట్టు ఎక్సైజ్ సీఐ డి. అనిల్‌కుమార్ తెలిపారు. సబ్బవరంలో 8 మద్యం దుకాణాలకు 226, పరవాడలో 11 దుకాణాలకు 101 దరఖాస్తులు అందాయన్నారు.

ఈ నెల 14న ఉదయం 8 గంటలకు అనకాపల్లి గవరపాలెం (నూకాలమ్మగుడికి వెళ్లే రహదారిలో) గల సత్యాస్ లక్ష్మీ గ్రాండ్ ఫంక్షన్ హాలులో జిల్లా కలెక్టర్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అధికారి ఆధ్వర్యంలో లాటరీ నిర్వహిస్తామన్నారు. షాపులు కోసం దరఖాస్తున్న వారు ఉదయం 8 గంటలకు నిర్దేశిత ప్రాంతానికి చేరుకోవాలని సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ వివి రమణ తెలిపారు.

మార్కెట్‌లో దసరా సందడి

సబ్బవరం, అక్టోబరు 11 : విజయదశమి సందర్భంగా మండల కేంద్రంలో మార్కెట్‌కు ప్రత్యేక శోభ సంతరించుకుంది. ఇంట్లోకి అవసరమయ్యే వస్తువులతో పాటు వాహనాలు కొనుగోళ్లు చేస్తున్నారు. దసరాకు కావలసిన నూతన వస్త్రాలు, పూజలకు అవసరయ్యే సామగ్రి కొనుగోలుకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలి రావడంతో మండల కేంద్రం సందర్శకులతో కిటకిటలాడింది.



కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న మార్కెట్

రూ.10 కోట్ల మంజూరుపై కూటమి నేతల హర్షం

కొత్తూరు, అక్టోబర్ 11 : అనకాపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు రూ. 10 కోట్లు మంజూరు చేయడంపై కూటమి నేతలు హర్షం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మపాల మాజీ సర్పంచ్ కర్రి బాబీ, మాజీ జడ్పీటీసీ భరత్‌బాబు, తుమ్మపాల ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీ పనులు, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కొళాయిలు, గ్రామాల అభివృద్ధికి ఈ నెల 14 నుంచి 20 వరకు పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. సమావేశంలో కూటమి నేతలు తలారి కాశీనాయుడు, బంటు రవి, బత్తుల రమేష్, గంగుపాం జగదీష్, పచ్చికూర రాము, కప్పిరి తాతారావు పాల్గొన్నారు.

అమ్మవార్ల ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు

ఎలమంచిలి అక్టోబరు 11 : ఎలమంచిలి మండలంలోని పేట బయ్యవరం గ్రామాల్లో శుక్రవారం దుర్గాదేవి, నూకాలమ్మ తల్లి అమ్మవార్ల మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ స్థానిక నేతలతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.

అచ్యుతాపురం రూరల్ : మండలంలోని హరిపాలెం-అందలాపల్లి పరిధిలోగల భగీరథీ అమ్మవారి ఆలయాన్ని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం హరిపాలెంలో రామాలయంలో ఏర్పాటు చేసిన విజయదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానిక నేతలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నక్కపల్లి, అక్టోబరు 11 : మండలంలోని సారిపల్లివానిపాలెం హైవే జంక్షన్ వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి విశాఖ కేజీహెచ్‌లో చికిత్సపొందుతూ మృతి చెందినట్టు ఏఎస్ఐ సత్యనారాయణ చెప్పారు. సారిపల్లివానిపాలెం గ్రామానికి చెందిన మామిడి నూకరాజు(55) ఈ నెల 3వ తేదీన బైక్‌పై వెళుతుండగా కారు ఢీకొన్నది. తీవ్రంగా గాయపడిన అతనిని చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో గురువారం రాత్రి మృతిచెందాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ చెప్పారు.

సైకిల్ పై నుంచి పడి వృద్ధుడి మృతి

అచ్యుతాపురం, అక్టోబరు 11 : సైకిల్ మీద వెళుతున్న వృద్ధుడు ప్రమాదవశాత్తూ రోడ్డుపై పడడంతో తీవ్రంగా గాయపడి మృతిచెందాడని సీఐ నమ్మి గణేశ్ తెలిపారు. మునగపాక మండలం కొత్త నాగవరం గ్రామానికి చెందిన కూనిశెట్టి అప్పారావు(61) గురువారం రాత్రి భోజనం చేసిన తరువాత మందులు కొనుక్కోవడానికి సైకిల్‌పై ఇరువాడ వెళ్లాడు. రాత్రయినా ఇంటికి తిరిగి రాలేదు. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. అచ్యుతాపురం-గాజువాక ప్రధాన రహదారిలో ఇరువాడ-నాగవరం మధ్య రోడ్డు పక్కన విగతజీవిగా కనిపించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ గణేశ్ తెలిపారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ



దెబ్బతిన్న ఆర్టీసీ బస్సు సైడు భాగం

పరవాడ, అక్టోబరు 11 : ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టిన ఘటనలో పెను ప్రమాదం తప్పింది. పరవాడ సంతబయలు సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.

గాజువాక డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రూట్ నంబరు 400 వై ఎలమంచిలి నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ప్రయాణికులతో బయలుదేరింది. సరిగ్గా పరవాడ సంతబయలు సమీపంలోకి వచ్చేసరికి అదే రహదారిలో ఇసుకలోడుతో వెళ్తున్న లారీ బస్సును ఢీకొంది. ఈ సంఘటన జరిగినప్పుడు బస్సులో 63మంది ప్రయాణికులు ఉన్నారు. అదృష్టవశాత్తూ ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. బస్సు ఓ వైపు కొంతమేర ధ్వంసమైంది. ప్రయాణికులను వేరొక బస్సులో గమ్యస్థానాలకు చేరవేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ మంత్రి గురునాథరావుకు నివాళి

అనకాపల్లి టౌన్, అక్టోబరు 11 : స్థానిక రింగురోడ్డులోని వైసీపీ కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ గురునాథరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు దంతులూరి దిలీప్‌కుమార్, మందపాటి జానకిరామరాజు, డాక్టర్ రామ్మూర్తి, మలసాల కిశోర్, మలసాల కుమార్‌రాజా, ఆళ్ల నాగేశ్వరరావు, కేఎం నాయుడు, కోరుకొండ రాఘవ తదితరులు గురునాథరావుకు నివాళులు అర్పించారు.









































అధికారుల తీరు మారడం లేదు

కొందరి వల్ల ఇబ్బందులు అంటూ టీడీపీ మండల సమావేశంలో చర్చ


సమావేశంలో ఆర్వై పాత్రుడు, దువ్వాసి వెంకటగిరి మధ్య వాగ్వాదం

మాకవరపాలెం, అక్టోబరు 11 : మండలంలోని రాచపల్లిలో జరిగిన టీడీపీ మండల పార్టీ కార్యకర్తల సమావేశం వాడివేడిగా సాగింది. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆర్వై పాత్రుడు ఇంటి వద్ద ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రుడు మాట్లాడుతూ ఈ నెల 14న నిర్వహించనున్న పల్లె పండగను విజయవంతం చేయాలన్నారు. అలాగే అధికారులను ఇబ్బందులకు గురి చేయవద్దని చెబుతుండగా, నారాయణరాజుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దువ్వాసి వెంకటగిరి అడ్డుతగిలారు. ప్రభుత్వం మారినా అధికారులు తీరు మాత్రం మారలేదని ధ్వజమెత్తారు. గ్రామాల్లో అధికారులు వైసీపీ నాయకులకే అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పార్టీ అధికారంలోకి రాకముందే అనేక ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడూ అదే పరిస్థితి ఉందన్నారు. పార్టీ కార్యాలయంలో సమావేశాలు మానివేసి రాచపల్లి మీ ఇంటి వద్ద సమావేశం నిర్వహించడంతో కొందరు నాయకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మాకవరపాలెం, రాచపల్లి, గిడుతూరు గ్రామాలకు చెందిన నాయకులు సమావేశానికి రావడంలేదన్నారు. సమావేశం యథావిధిగా తామరంలో నిర్వహించాలన్నారు. దీనిపై పార్టీ అధ్యక్షుడు పాత్రుడు మాట్లాడుతూ ఎవరూ వచ్చినా, రాకపోయినా సమావేశం ఇక్కడే నిర్వహిస్తామని తెగేసి చెప్పారు. దీంతో ఈ నేతలిరువురి మధ్య వాగ్వాదం నెలకొంది. అలాగే పశువుల షెడ్ల జాబితాలు అధికారుల వద్దకు వెళ్లేసరికి మార్పులు జరుగుతున్నాయని వెంకటగిరి అన్నారు. ఇటీవల గ్రామాలకే కేంద్ర బృందం వస్తే, వారికి తప్పుడు నివేదికలు ఇచ్చినా ఏ నాయకుడూ పట్టించుకోలేదన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు అల్లు రామున్నాయుడు, గోవింద పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

నర్సీపట్నం, అక్టోబరు 11 : అగ్నిమాపక కేంద్రం సమీపంలో నర్సీపట్నం-తుని రోడ్డులోని గోతుల్లో బైక్ అదుపుతప్పి జరిగిన ప్రమాదంలో భార్యా భర్తలు గాయపడ్డారు. పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఈ నెల తొమ్మిదో తేదీన నాతవరం మండలం జిల్లెడపూడికి చెందిన ఐతే కుమారస్వామి, భార్య సుధారాణితో బైక్ మీద నర్సీపట్నంలోని అత్తారింటికి వస్తున్నారు.

స్థానిక అగ్నిమాపక కేంద్రం సమీపంలోని రోడ్డు గొయ్యిలో బైక్ పడి అదుపుతప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో సుధారాణి తీవ్రంగా గాయపడటంతో కేజీహెచ్‌కు తరలించారు. కుమార స్వామి స్వల్పంగా గాయపడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రమేశ్ తెలిపారు.

21 మద్యం షాపులకు 543 దరఖాస్తులు

నర్సీపట్నం, అక్టోబరు 11 : నర్సీపట్నం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 21 మద్యం దుకాణాలకు 543 దరఖాస్తులు వచ్చినట్టు సీఐ సునీల్‌కుమార్ తెలిపారు.

వీటిలో ఆన్‌లైన్‌లో ద్వారా 139, ఎక్సైజ్ ఆఫీసులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు ద్వారా 404 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. మునిసిపాలిటీలో 7 మద్యం దుకాణాలకు 135, రూరల్ పరిధిలో మూడు షాపులకి 42, రోలుగుంటలో 3 మద్యం షాపులకి 80, కోటవురట్ల మండలంలో 4 షాపులకు 76, మాకవరపాలెంలో 4 దుకాణాలకి 71 దరఖాస్తులు అందాయని తెలిపారు.

మెకానిక్ షెడ్డులో మంటలు

నర్సీపట్నం, అక్టోబరు 11 : పెదబొడ్డేపల్లి మదుం సమీపంలోని మెకానిక్ షెడ్‌లో బైక్ మర్మతులు చేస్తుండగా మంటలు చెల రేగి ఒకరి కాలికి గాయాలయ్యాయి. పట్టణ పోలీసులు అందించిన వివరాలు ప్రకారం గురువారం కోటవురట్ల మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన లాలం నూకినాయుడు బైక్ రిపేరు చేయించడానికి పెదబొడ్డేపల్లి మదుం దగ్గర మెకానిక్ షెడ్డుకు ఇచ్చాడు. బైక్ ట్యాంక్‌లో పెట్రోల్ తీసి శుభ్రం చేస్తుండగా, పక్కన మరో వ్యక్తి సిగరెట్టు అంటించడంతో ఒక్కసారిగా మంటలు అంటుకొని నూకినాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. షెడ్డులో ఉన్న మరో ముగ్గురి స్వల్పంగా కాలిన గాయాలయ్యాయి. నూకినాయుడు విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రమేశ్ తెలిపారు.

తొలగిన చెత్త సమస్య

... 1వ పేజీ తరువాయి

అధికారంలో వున్న వైసీపీ కౌన్సిలర్లు కూడా ప్రతిఇ కౌన్సిల్ సమావేశంలో చెత్త సమస్యను ప్రస్తావించి, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడం పరిపాటిగా మారింది. బలిఘట్టం డంపింగ్ యార్డులో ఖాళీ స్థలం లేకపోవడంతో చెత్త తరలించేందుకు అవకాశం లేదని శానిటరీ ఇన్‌స్పెక్టర్ సమాధానం ఇచ్చేవారు.

ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్థానిక ఎమ్మెల్యే, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పట్టణంలో పారిశుధ్య సమస్యపై దృష్టి పెట్టారు. చెత్త సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆయన ఆదేశించడంతో మునిసిపల్ కమిషనర్ జంపా సురేంద్ర చర్యలు చేపట్టారు. నర్సీపట్నం డంపింగ్ యార్డులోని చెత్తను విశాఖపట్నం కాపులుప్పాడలోని జిందాల్ కంపెనీకి చెందిన చెత్త నుంచి విద్యుత్ తయారీ కేంద్రానికి తరలిస్తున్నారు. మూడు టిప్పర్లతో రోజూ 30 టన్నులకుపైగా చెత్తను పంపుతున్నారు. దీంతో డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్త సమస్య తొలగిపోనున్నది.

తుప్పల మధ్య విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు


తుప్పల మధ్య ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

కృష్ణాదేవిపేట, అక్టోబరు 11 : గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు పరిస్థితి అధ్వానంగా ఉన్నాయి. విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవటంతో కొన్నిచోట్ల విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లు, స్తంభాలపై పాదులు పాకాయి. మరి కొన్ని చోట్ల చుట్టూ పొదలు పెరిగి పోయాయి. దీనివల్ల సాంకేతిక సమస్యలు ఎదురై తరచూ విద్యుత్ కోతలు తప్పడం లేదని వినియోగదారులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా రామచంద్రపురం, ఏఎల్ పురం, పాత కృష్ణాదేవిపేట, నాగాపురం, కొంగసింగి తదితర గ్రామాల్లో వీధుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆయా గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పొలాల్లో ఉండే స్తంభాల పరిస్థితి మరింత అధ్వానంగా ఉందని అంటున్నారు. ఈ విషయమై ఎప్పటికప్పుడు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని రైతులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల వద్ద పరిసరాలు శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

మహిషాసురమర్దినిగా దుర్గమ్మ


చోడవరం, కొత్తకోటలో మహిషాసురమర్దిని అవతారంలో దుర్గాదేవి

చోడవరం, అక్టోబరు 11: దశమి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు శుక్రవారం పాత బస్టాండ్ ఆవరణలోని దుర్గాదేవి మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అర్చకులు శివ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

బుచ్చెయ్యపేట: సీతయ్యపేట దుర్గామలేశ్వరీ ఆలయం, వడ్డాది, విజయరామరాజుపేట, మంగళాపురం, లోపూడి, దిబ్బిడి, బుచ్చెయ్యపేట, రాజాం, గున్నెంపూడి తదితర గ్రామాల్లోని మండపాల్లో శరన్నవరాత్రి మహోత్సవాల్లో దుర్గమ్మ మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వడ్డాది, పెదపూడి తదితర గ్రామాల్లో అన్నసమారాధన నిర్వహించారు.

రావికమతం: కొత్తకోట దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు శుక్రవారం మహిసురమర్దినిగా భక్తులకు దర్శినమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు వేపా రామకృష్ణ కిశోర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దొండపూడి, కన్నంపేట, మర్రివలస, వమ్మవరం, గంపవనిపాలెం, జడ్.కొత్తపట్నం గ్రామాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

విజయవాడ దుర్గమ్మ దర్శనానికి తరలిన భక్తులు


దుర్గమ్మ దర్శనానికి వెళ్తున్న కొమిర, మత్స్యపురం భక్తులు

రావికమతం, అక్టోబరు 11: భవానీ మాలాధారణ చేసిన భక్తులు దీక్షలు పూర్తిచేసుకుని విజయవాడ కనక దుర్గమ్మ దర్శనానికి శుక్రవారం బయలుదేరారు. మండలంలోని కొమిర, మత్స్యపురం, చినపాచిల, గుమ్మాళ్లపాడు, రావికమతం, గుడ్డిప, తట్టబంద, దొండపూడి, కొత్తకోట తదితర గ్రామాలకు చెందిన భక్తులు శనివారం విజయవాడలో జరిగే దసరా వేడుకల్లో పాల్గొంటారు. ఈ మేరకు మండలంలోని పలు పీఠాల నుంచి గ్రామ పొలిమేరలు దాటే వరకూ కాంగో, డప్పు వాయిద్యాలు, బాణసంచా పేలుళ్లతో భారీ ఊరేగింపుగా భక్తులను ఆయా గ్రామాల ప్రజలు పంపారు.

'బత్తుల'కు టీడీపీ నేతల అభినందనలు


తాతయ్యబాబుకు అభినందనలు తెలుపుతున్న నేతలు

చోడవరం, అక్టోబరు 11: రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బత్తుల తాతయ్యబాబును మండల టీడీపీ నాయకులు కలిసి అభినందించారు. పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డేడ గంగాధర్, సీనియర్ నాయకులు వేగి శ్రీను, బొడ్డేడ ఈశ్వరరావు, లక్కవరం మాజీ సర్పంచ్ కర్రి కోటేశ్వరరావు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

హైమాస్ట్ లైట్ తొలగింపు

మాడుగుల, అక్టోబరు 11: మాడుగుల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన టవర్ లైట్‌ను ఎట్టకేలకు సర్పంచ్ యడ్ల కళావతి ఆధ్వర్యంలో శుక్రవారం తొలగించారు. దీని కారణంగా బస్సులు రాకపోకలు, మళ్లించే సమయంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడేది. టీడీపీ నాయకులు చొరవతో దాన్ని తొలగించి ప్రజలకు, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా బస్ సెల్టర్ దగ్గర ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

భారీ అన్నసమారాధన

మాడుగుల: దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరయ్యారు.

చీడికాడలో...

చీడికాడ: స్థానిక దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్న సమారాధన ఏర్పాటు చేశారు. చీడికాడ, మంచాల, జి.కొత్తపల్లి, తురువోలు, తంగుడుపల్లి, శిరిజాం, ఎస్ఎన్.పురం, ఎల్ఎన్.పురం గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చారు.

సంక్షిప్తంగా..

మద్యం షాపులకు 234 దరఖాస్తులు

గొలుగొండ, అక్టోబరు 11 : గొలుగొండ ఎక్సైజ్ కార్యాలయ పరిధిలో 8 మద్యం షాపులకు 234 దరఖాస్తులు అందినట్టు సీఐ మధుకుమార్ తెలిపారు. మండలంలోని గొలుగొండ ఎక్సైజ్ కార్యాలయంలో మద్యంషాపులకు దరఖాస్తులుశుక్రవారం రాత్రి ఏడు గంటల వరకూ దరఖాస్తులు స్వీకరించారు. నాతవరం, గొలుగొండ మండలాలకు జనాభా ప్రాతిపదికన ఒక్కో మండలానికి నాలుగు మద్యం షాపులు చొప్పున దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించారు. గొలుగొండ ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరణ ప్రక్రియ సాగింది. గొలుగొండలో నాలుగు షాపులకుగాను 133, నాతవరంలో నాలుగు షాపులకు 101 చొప్పున దరఖాస్తులు పడ్డాయని తెలిపారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 14న లాటరీ పద్ధతిలో దుకాణాలు కేటాయించారు.

భక్తిశ్రద్ధలతో దుర్గాదేవికి పూజలు


పూజల్లో పాల్గొన్న భక్తులు

గొలుగొండ , అక్టోబరు 11 : పలు గ్రామాల్లో శుక్రవారం దుర్గాదేవి ఆలయాల వద్ద భారీగా అన్నసమారాధన కార్యక్రమాలు చేపట్టారు. మండలంలోని గొలుగొండ, చీడిగుమ్మల, పాకలపాడు, జోగంపేట, ద్వారకానగరం, పప్పుశెట్టిపాలెం, కొత్తమల్లంపేట, కొత్తఎల్లవరం, గుండుపాల, ఏటిగైరంపేట గ్రామాల్లో దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జంగిల్ క్లియరెన్స్ చేపట్టరూ..

మాడుగుల రూరల్, అక్టోబరు 11 : మండలంలోని వడ్డాది జంక్షన్ నుంచి వీరవిల్లి అగ్రహారం వెళ్లే ఆర్ అండ్ బీ రోడ్డులో పలు చోట్ల జంగిల్ క్లియరెన్స్ చేపట్టక రహదారి రెండువైపులా దట్టంగా పొదలు పెరిగాయి. దీంతో ఈ దారిలో ప్రయాణం అంటేనే పాదచారులు, వాహనచోదకులు భీతిల్లుతున్నారు.ప్రమాదకర మలుపులు ఉన్న ఈ మార్గంలో తుప్పలు పెరిగిపోవడంతో ఎదుట వచ్చే వాహనాలను గుర్తించే అవకాశమే లేకుండా పోతోందని వాహనదారులు అంటున్నారు.

22 దుకాణాలకు 535 దరఖాస్తులు

చోడవరం, అక్టోబరు 11: స్థానిక ఎక్సైజ్ శాఖ పరిధిలో 22 మద్యం దుకాణాలకు 535 దరఖాస్తులు దాఖలయ్యాయి. చోడవరం మండలంలో ఎనిమిది దుకాణాలకు 173, కోటపాడులో ఐదుకు 118, దేవరాపల్లిలో నాలుగుకు 104, బుచ్చయ్యపేటలో ఐదు దుకాణాలకు 135 దరఖాస్తులు వచ్చాయి.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

మాడుగుల, అక్టోబరు 11: మండల కేంద్రంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆర్టీసీ, ఆటో మోటర్ వర్కర్స్ యూనియన్ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. దసరా సందర్భంగా వేకువజాము నుంచి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే గ్రామం విద్యుత్ వెలుగులతో కళకళలాడుతుంది.

దేవరాపల్లిలో మనగుడి కార్యక్రమం

దేవరాపల్లి, అక్టోబరు 11: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం టీటీడీ ఆధ్వర్యంలో మన గుడి కార్యక్రమం జరిగింది. ఉమామహేశ్వరీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి విగ్రహం వద్ద లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమం జరిగిది. కార్యక్రమంలో జిల్లా ధార్మిక మండలి సభ్యులు మల్లపూడి సత్యనారాయణ, హిందూ ధర్మ పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ చల్లా సత్యన్నారాయణ, చంద్రమౌళి సుశీల సమక్షంలో జరిగింది. ఎ.కొత్తపల్లిలో చెంచయ్యయూత్ దుర్గాదేవీ పూజల్లో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

క్రైం... crime news

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నక్కపల్లి, అక్టోబరు 11: మండలంలోని సారిపల్లివానిపాలెం హైవే జంక్షన్ వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి విశాఖ కేజీహెచ్‌లో చికిత్సపొందుతూ మృతిచెందినట్టు ఏఎస్ఐ సత్యనారాయణ చెప్పారు. సారిపల్లివానిపాలెం గ్రామానికి చెందిన మామిడి నూకరాజు(55) ఈ నెల 3వ తేదీన బైక్‌పై వెళుతుండగా కారు ఢీకొన్నది. తీవ్రంగా గాయపడిన అతనిని చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో గురువారం రాత్రి మృతిచెందాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ చెప్పారు..

సైకిల్ పైనుంచి పడి వృద్ధుడి మృతి

అచ్యుతాపురం, అక్టోబరు 11: సైకిల్ మీద వెళుతున్న వృద్ధుడు ప్రమాదవశాత్తూ రోడ్డుపై పడడంతో తీవ్రంగా గాయపడి మృతిచెందాడని సీఐ నమ్మి గణేశ్ తెలిపారు. మునగపాక మండలం కొత్త నాగవరం గ్రామానికి చెందిన కూనిశెట్టి అప్పారావు(61) గురువారం రాత్రి భోజనం చేసిన తరువాత మందులు కొనుక్కోవడానికి సైకిల్‌పై ఇరువాడ వెళ్లాడు. రాత్రయినా ఇంటికి తిరిగి రాలేదు. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. అచ్యుతాపురం-గాజువాక ప్రధాన రహదారిలో ఇరువాడ-నాగవరం మధ్య రోడ్డు పక్కన విగతజీవిగా కనిపించాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ గణేశ్ తెలిపారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ


దెబ్బతిన్న ఆర్టీసీ బస్సు సైడు భాగం

పరవాడ, అక్టోబరు 11 : ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టిన ఘటనలో పెను ప్రమాదం తప్పింది. పరవాడ సంతబయలు సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.

గాజువాక డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రూట్ నంబరు 400 వై ఎలమంచిలి నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ప్రయాణికులతో బయలుదేరింది. సరిగ్గా పరవాడ సంతబయలు సమీపంలోకి వచ్చేసరికి అదే రహదారిలో ఇసుకలోడుతో వెళ్తున్న లారీ బస్సును ఢీకొంది. ఈ సంఘటన జరిగినప్పుడు బస్సులో 63మంది ప్రయాణికులు ఉన్నారు. అదృష్టవశాత్తూ ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. బస్సు ఓ వైపు కొంతమేర ధ్వంసమైంది. ప్రయాణికులను వేరొక బస్సులో గమ్యస్థానాలకు చేరవేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రానికి పూర్వ వైభవం

▸▸ మాజీ ఎమ్మెల్సీ నాగజగదీశ్వరరావు

అనకాపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అస్తవ్యస్తంగా మారి న రాష్ట్రానికి పూర్వవైభవం తెచ్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నా రని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రం లో పరిశ్రమల ఏర్పాటు ప్రగతిపై శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అన్ని రంగాల్లో ప్రగతిపథంలో నడుస్తుందని, ఇందు లోభాగంగా చంద్రబాబు, లోకేష్, పవన్‌కల్యాణ్‌ల కృషితో త్వరలో రాష్ట్రాని కి పారిశ్రామికవేత్తలు రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం శుభపరిణామం అన్నారు.

వినోద్‌రాజును పరామర్శించిన కూటమి నేతలు


మాజీఎంపీపీ యేజెర్ల వినోద్‌రాజును పరామర్శిస్తున్న కూటమి నాయకులు

ఎస్. రాయవరం, అక్టోబరు 11: మండలంలోని పెదగుమ్ములూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, టీడీపీ నేత యేజెర్ల వినోద్‌రాజును శుక్రవారం టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మాజీ అధ్యక్షుడు ఎన్. వెంకటరాజు, సీనియర్ నాయకులు గుర్రం రామకృష్ణ, జనసేన మండల నేత చిరంజీవి, నక్కపల్లి మండల టీడీపీ నేత కొప్పిశెట్టి బుజ్జి పరామర్శించారు. వినోద్‌రాజు తన ఇంటిలో ప్రమాదవశాత్తు జారి పడిపోవడంతో ఆయన కాలుకి గాయం అయ్యింది. దీంతో విషయం తెలుసుకున్న నాయకులు ఆయన్ని పరామర్శించారు.

పరవాడలో 11 షాపులకు 101 దరఖాస్తులు

పరవాడ, అక్టోబరు 11 : మండలం నుంచి 11 మద్యం షాపులకు 101 దరఖాస్తులు వచ్చా యి. ఒక్కో షాపునకు యావరేజ్‌గా తొమ్మిది దరఖాస్తులు వచ్చాయి. 24 నంబరు షాపునకు తొమ్మిది దరఖాస్తులు రాగా, 25, 26, 27 నంబరు గల షాపులకు పదేసి చొప్పున దరఖాస్తులు, 28, 29, 30, 31, 32, 33 షాపులకు తొమ్మిదేసి చొప్పున దరఖాస్తులు, 34 నంబరు గల షాపునకు 11 దరఖాస్తులు వచ్చాయి. గతంలో దేశపాత్రునిపాలెం, లంకెలపాలెంలలో రెండేసి చొప్పున నాలుగు షాపులు ఉండేవి. అయితే ప్రస్తుతం అవి జీవీఎంసీ పరిధిలోకి కేటాయించారు. దీనికితోడు జీవీఎంసీకి ఐదు కిలోమీటర్ల లోపు ఉన్న పరవాడ, కలపాక, తానాం షాపులకు కూడా జీవీఎంసీ పరిధిలోని వీటి కేటాయింపు జరిగింది. అర్బన్ పరిధిలో లైసెన్స్ ఫీజుకు రూ. 85 లక్షలు, రూరల్ పరిధిలో రూ. 65 లక్షలు చెల్లించాల్సి ఉంది. దీంతో పరవాడ మండలం నుంచి దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. రూ. 85 లక్షలు లైసెన్సు ఫీజు చెల్లించి షాపులు పెట్టేందుకు ఇక్కడ వెనుకాడుతున్నారు. అలాగే గతంలో పరవాడ ఏరియాలో వ్యాపారం చేసిన కొంత మంది సిండికేటుగా ఏర్పడ్డారు.

అరకులోయలో బెంగాలీ పర్యాటకుల సందడి

అరకులోయ, అక్టోబరు11: అరకులోయలో దసరా సెలవులు సందర్భంగా బెంగలీ పర్యాటకులు సందడి చేశారు. అక్టోబరు మొదటి వారం నుంచే బెంగాలీ పర్యాటకులు పెద్ద ఎత్తున సందర్శించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ దఫా కొంత ఆలస్యం అయినప్పటికీ బెంగాళీ పర్యాటకులు ఓ మోస్తరుగా అరకులోయకు రావడంతో సందడి ప్రారంభమైంది. అరకులోయలోని మ్యూజియం, కళాగ్రామం, స్కై-సైక్లింగ్, బోటుషికారు, జిప్‌లైనర్‌లో, పద్మాపురం గార్డెన్‌లను పెద్ద ఎత్తున సందర్శించారు. హోటళ్లు, రిసార్టులు, అన్నీ పర్యాటకులతో కళకళలాడుతూ కనిపించాయి. చిరువ్యాపారులకు వ్యాపారం జరిగింది. టాక్సీ, ఆటోవాలాలకు వ్యాపారం జరిగింది. శుక్రవారం సంత కావడంతో అరకులోయ పట్టణం సందడిగా ఉంది.

అమ్మవారి సన్నిధిలో హోమం, కుంకుమార్చన

సీలేరు, అక్టోబరు 11: జీకేవీధి మండలం సీలేరులో నిర్వహిస్తున్న 34వ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో శుక్రవారం అమ్మవారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో హోమం, కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హోమం, సామూహిక కుంకుమార్చనలో సీలేరు, పరిసర గ్రామాలకు చెందిన మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ధారకొండలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	118.00
లైవ్ ధర	138.00
విత్ స్కిన్	246.00
స్కిన్ లెస్	256.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	525
విజయనగరం	529
శ్రీకాకుళం	529


ప్రకృతి అందాలతో కనువిందు చేస్తున్న రైవాడ జలాశయం

ప్రకృతి అందాల కనువిందు!

మన్యంలో ప్రకృతి అందాలకు కొదవలేదు. అనంతగిరి మండలంలోని జీనబాడు-పెదకోట మధ్యలో నిండుగా కళకళలాడుతున్న రైవాడ జలాశయం, చుట్టూ కొండలు చూపరుల మదిని దోచేస్తున్నాయి. - అనంతగిరి

అచ్యుతాపురం సంతలో దసరా సందడి

▸▸ భారీగా గొర్రెలు, నాటుకోళ్ల అమ్మకాలు

▸▸ 30 శాతం వరకు పెరిగిన ధరలు

అచ్యుతాపురం, అక్టోబరు 11: దసరా సందర్భంగా అచ్యుతాపురంలో శుక్రవారం జరిగిన సంత గొర్రెలు, మేకలు, నాటుకోళ్ల అమ్మకాలతో సందడిగా మారింది. దసరా పండుగ కావడంతో పెంపకందారులతోపాటు కొనుగోలుదారులు కూడా పెద్ద సంఖ్యలో వచ్చారు. సాధారణ రోజులతో పోలిస్తే గొర్రెలు, నాటుకోళ్ల ధరలు 30 శాతంపైగా పెరిగాయి.


అచ్యుతాపురం సంతలో గొర్రెలు


సంతలో అమ్మకానికి తీసుకువచ్చిన నాటుకోళ్ల

ప్రతి శుక్రవారం అచ్యుతాపురంలో భారీగా సంత జరుగుతుంది. ముఖ్యంగా పశువులు, గొర్రెలు, మేకలు, నాటుకోళ్ల అమ్మకాలు, కొనుగోళ్లకు ఈ సంత ప్రసిద్ధి చెందింది. దీంతో ఎలమంచిలి నియోజకవర్గంతోపాటు అనకాపల్లి, విశాఖ, విజయనగరం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి కూడా కొనుగోలుదారులు వస్తుంటారు. దసరా, సంక్రాంతి పండుగల ముందు జరిగే సంతల్లో నాటుకోళ్లు, మేకలు, గొర్రెలు ఎక్కువగా అమ్ముడుపోతుంటాయి. శుక్రవారం జరిగిన సంతకు వేల సంఖ్యలో నాటు కోళ్లు, వందలాది మేకలు, గొర్రెలను తీసుకువచ్చి విక్రయించారు. సాధారణ రోజులతోపోలిస్తే మేకలు, గొర్రెలు రూ.1,500 నుంచి రూ.2,500 వరకు అధికంగా ధర పలికాయి. గత వారం సుమారు రెండు కేజీల బరువున్న నాటుకోడి రూ.1,600లకు విక్రయించగా, ఈ వారం రూ.2,100కు విక్రయించారు.

సబ్‌డివిజన్‌లో నాలుగు మల్టీపర్పస్ భవనాలు

▸▸ జన్‌మన్ పథకంలో రూ.2.24 కోట్లు మంజూరు


▸▸ టీడబ్ల్యూ డీఈఈ రఘునాథరావు నాయుడు


సమావేశంలో మాట్లాడుతున్న డీఈఈ రఘునాథరావు నాయుడు

చింతపల్లి, అక్టోబరు 11: సబ్ డివిజన్ పరిధిలో ప్రధానమంత్రి జన్‌మన్ పథకంలో రూ.2.24కోట్లతో నాలుగు మల్టీపర్పస్ భవనాలు మంజూరయ్యాయని స్థానిక గిరిజన సంక్షేమ శాఖ డీఈఈ రఘునాథరావు నాయుడు అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. జన్‌మన్ పథకం నిధులతో గానుగువీధి, రాజుబంద, లబ్బంగికొత్తవీధి, వంట్లమామిడి గ్రామాల్లో మల్టీపర్పస్ భవనాలు నిర్మించనున్నామన్నారు. ఒక్కొక్క భవనం నిర్మాణానికి రూ.60లక్షలు కేటాయించినట్టు చెప్పారు. ఈ భవనాల నిర్మాణాలు త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు. చింతపల్లిలో రూ.1.1కోట్ల ఎస్‌సీఏ నిధులతో శిక్షణ కేంద్రం నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ భవనం నిర్మాణాలు 70 శాతం పూర్తి చేశామన్నారు. మరో రెండు నెలల్లో పనులు పూర్తి చేస్తామన్నారు. కొయ్యూరు మండలంలో రూ.8కోట్ల ఆర్టికల్ 27 నిధులతో బచ్చింత-వాలమామిడి గ్రామాలకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నామన్నారు. తాండవ ఆశ్రమ పాఠశాలలో రూ.3.5కోట్లతో అదనపు తరగతి భవనాలు నిర్మించనున్నామన్నారు. అలాగే లంబసింగి స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఈ ఏడాది చివరి నాటికి మ్యూజియం పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. సమావేశంలో ఏఈఈలు యాదకిశోర్, శ్రీవిద్య పాల్గొన్నారు.

ఆకట్టుకున్న దుర్గాదేవి దీపారాధన

ఎస్. రాయవరం, అక్టోబరు 11: మండలంలోని వేమగిరి గ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి మండపం వద్ద శుక్రవారం గ్రామస్థులు దీపారాధన నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన కూరపాటి దుర్గ సుమారు 18 అడుగుల కనకదుర్గమ్మ వారి చిత్రాన్ని గీసి, దానిపై రకరకాల రంగులు అద్ది ప్రమిదుల దీపాలను వెలిగించారు. ఆ దీపాల కాంతుల్లో అమ్మవారి రూపం అద్భుతంగా భక్తులకు దర్శనమిచ్చింది. సుమారు ఐదు గంటలపాటు శ్రమించి కనకదుర్గమ్మ చిత్రాన్ని గీసినట్టు దుర్గ తెలిపారు.


వేమగిరిలో దుర్గాదేవి రూపంలో ఆకట్టుకుంటున్న దీపారాధన

భక్తిశ్రద్ధలతో కనకదుర్గమ్మ ఊరేగింపు


అమ్మవారి ఊరేగిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, అక్టోబరు 11 : స్థానిక లక్ష్మీదేవిపేటలోని కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు గురువారం రాత్రి భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు రత్నాకర్‌ను ఘనంగా సత్కరించారు. రథంపై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని రత్నాకర్ ప్రారంభించారు. దారి పొడువున అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. అలాగే విగ్రహ దాతలు కొణతాల వాసు, దొడ్డి రాము, ముప్పన లింగేశ్వరరావుల ఇళ్ల వద్ద నుంచి అమ్మవారికి భారీ ఎత్తున సారె ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ క మిటీ ప్రతినిధులు రాయవరపు జోగిరాజు, పొలమరశెట్టి విజయ్‌కుమార్, నందా బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు సంతకు పోటెత్తిన చిలగడ దుంపలు

25 కిలోలు రూ.400కు విక్రయం

పాడేరు, అక్టోబరు 11 (ఆంధ్ర జ్యోతి): జిల్లా కేంద్రం పాడేరులో శుక్రవారం జరిగిన వారపు సంతకు చిలగడ దుంపలు పోటెత్తాయి. ఊహించని విధంగా పాడేరు, జి.మాడుగుల, హుకుంపేట మండలాలకు చెందిన గిరిజన రైతులు దుంపలను అధికంగా సంతకు తీసుకువచ్చారు. సుమారు పది టన్నుల వరకు దుంపలు వచ్చినట్టు వర్తకులు అంచనా వేస్తున్నారు. మైదాన ప్రాంతాలైన అనకాపల్లి, నర్సీపట్నం, తుని, కాకినాడ, రాజమండ్రి, తాడేపల్లిగూడెం ప్రాంతాలకు చెందిన వర్తకులు పాడేరు వచ్చి గిరిజన రైతుల నుంచి ఈ దుంపలను కొనుగోలు చేసి తమ వాహనాల్లో మైదాన ప్రాంతానికి తరలించుకుపోతున్నారు. 25 కిలోలు బరువు ఉండే (గంపడు) దుంపలను రూ.400 చొప్పున వర్తకులు శుక్రవారం కొనుగోలు చేశారు. ఇక్కడ తమ వద్ద కొనుగోలు చేసిన దుంపలను ఉత్తర భారతదేశంలోని పలు మార్కెట్‌లకు ఎగుమతి చేస్తారని గిరిజన రైతులు తెలిపారు. అలాగే ఈ దుంపలకు ఉత్తర భారతదేశంలో డిమాండ్ ఉందని వర్తకులు అంటున్నారు.


పాడేరు సంతకు రైతులు తీసుకువచ్చిన చిలగడ దుంపలు


విద్యుత్ దీపాల వెలుగుల్లో ఉపమాక ఆలయం

విజయదశమి వేడుకలకు వెంకన్న ఆలయం ముస్తాబు

నక్కపల్లి, అక్టోబరు 11: మండలంలోని ఉపమాక క్షేత్రం విజయదశమి వేడుకలకు ముస్తాబైంది. దసరా ఉత్సవాలు సందర్భంగా ఆశ్వీయుజమాసం ప్రారంభం నుంచి పది రోజులపాటు ఆలయంలో పలు పూజా కార్యక్రమాలు, తిరువీధి సేవలు జరుగుతుంటాయి. శనివారం విజయదశమి రోజున శమీ పూజ, వినోద ఉత్సవం నిర్వహిస్తారు. దశమి ముందు రోజున మృగవేటకు వెళ్లిన స్వామివారు అత్తింటి వారిచ్చిన అంగుళీకరణాన్ని జారవిడుచుకుంటారు. మృగవేట అనంతరం తిరిగివెళ్లిన స్వామివారిని, తన పుట్టింటి వారిచ్చిన ఉంగరమేది? ఎవరికిచ్చారు? అని నిలదీస్తారు. దీంతో పారేసుకున్న ఉంగరాన్ని వెతకడానికి స్వామివారు తిరిగి వెళతారు. వినోద ఉత్సవంగా పిలిచే ఈ సన్నివేశాలను ఆలయ అర్చకుల పరివారం కళ్లకు కట్టినట్టు ఎంతో రసవత్తరంగా నిర్వహిస్తుంది. వినోద ఉత్సవం శనివారం మధ్యాహ్నం మాడవీధుల్లో జరుగుతుంది.

మహిషాసురమర్దిని అవతారంలో దుర్గమ్మ


మహిషాసుర మర్దిని అవతారంలో దుర్గమ్మ

నర్సీపట్నం, అక్టోబరు 11: స్థానిక దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం విజయ దశమి సందర్భంగా ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు, పూజలు నిర్వహించారు. దేవదాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణలో 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేశ్ పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లోకేశ్‌ను కలిసిన తాతయ్యబాబు


మంత్రి లోకేశ్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్న పీలా గోవింద, బత్తుల తాతయ్యబాబు, పల్లా శ్రీనివాసరావు

బుచ్చెయ్యపేట, అక్టోబరు 11: రాష్ట్ర హెచ్‌ఆర్‌డీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేశ్‌ను శుక్రవారం రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తమను చైర్మన్‌లుగా నియామకానికి సహకరించినందుకు ఇరువురు కృతజ్ఞతలు తెలిపారు. వారితోపాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉన్నారు.

బాధ్యతగా పనిచేస్తే మంచి అవకాశాలు

సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ శివదత్‌కు హోం మంత్రి అనిత సూచన


హోం మంత్రి అనితను కలిసి శివదత్

నక్కపల్లి, అక్టోబరు 11 : తొలిసారిగా సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జనసేన పార్టీ రాష్ట్ర సెక్రటరీ బోడపాటి శివదత్‌ను శుక్రవారం హోం మంత్రి వంగలపూడి అనిత అభినందించారు. శుక్రవారం విజయవాడలోని హోంమంత్రిని ఆమె నివాసంలో శివదత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు అనిత పలు సూచనలు చేశారు. గడచిన ఐదేళ్లలో సివిల్ సప్లయి విభాగం నిర్వీర్యమైపోయిందని, ఈసారి నాణ్యమైన సేవలు ప్రజలకు అందేలా కృషి చేయాలన్నారు. దక్కిన అవకాశాన్ని బాధ్యతగా తీసుకుని, అంకితభావంతో పనిచేస్తే మంచి ఫలితం వుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా అనితకు శివదత్ కృతజ్ఞతలు తెలిపారు.

అంతాడలో స్వచ్ఛత హీ సేవ

కొయ్యూరు, అక్టోబరు 11: పరిసరాల పరిశుభ్రతతోనే అంటు వ్యాధులకు చెక్ పెట్టవచ్చని అంతాడ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, సర్పంచ్ చంద్రరరావు అన్నారు. బంగారమ్మపేట-1 సచివాలయ పరిధిలోని అంతాడలో గురు, శుక్రవారాలు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ఇళ్ల పరిసరాలు, గ్రామ పరిసరాలలో గల తుప్పలను తొలగించారు.